

manisakshitelugudaliy@gmail.com

మణి సాక్షి

MANISAKSHI

నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు

ఎడిటర్ : తాండ్ర శంకర్ గౌడ

జాతీయ తెలుగు | సంచలన దిన పత్రిక

Published from Hyderabad, Mahaboob Nagar, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Kurnool, Chittoor, Visakhapatam, Prakasham

విలేకరులు కావలెను

మండల రిపోర్టర్లు

నియోజకవర్గం రిపోర్టర్లు

జిల్లా స్టాప్ రిపోర్టర్లు

కావలెను సంప్రదించండి

96184 67971

సంపుటి 03 , సంచిక : 19, ఆదివారం . 04 - 10 - 2026 , పేజీలు : 04, వెల : రూ 2/, సర్క్యులేషన్ : తెలంగాణ , ఆంధ్రప్రదేశ్


విద్యా, వైద్యంపై
సీఎం స్పెషల్
ఫోకస్

విద్యా, వైద్యంపై జిల్లాల వారీగా ప్రతి వారం సమీక్షించాలి: సీఎం రేవంత్‌రెడ్డి

విద్యా, వైద్యంపై జిల్లాల వారీగా అధికారులు ప్రతి వారం సమీక్షించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో విద్యా, వైద్యంపై సీఎంవో అధికారులతో శనివారం వీజఎ=ణలో సమీక్షా సమావేశం నిర్వహించారు.

హైదరాబాద్, అక్టోబరు 3 విద్యా, వైద్యంపై జిల్లాల వారీగా అధికారులు ప్రతి వారం సమీక్షించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి (ఎవశ్రీఖఅస్త్రుఖఖ జవీ =వఋఖ్ఖ్ర =వఎఎఎ) ఆదేశించారు. రాష్ట్రంలో విద్యా, వైద్యంపై సీఎంవో అధికారులతో వీజఎ=ణలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. నిర్మాణంలోని ప్రధాన ఆస్పత్రులపై సీఎం ఆరా తీశారు. ఎల్బీనగర్, అల్వాల్, వరంగల్, ఉస్మానియా ఆస్పత్రుల పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. ఆస్పత్రుల నిర్మాణం పూర్తయ్యే నాటికి సిబ్బంది నియామకాలు పూర్తి చేయాలని మార్గనిర్దేశం చేశారువైద్యులు, ఇతర సిబ్బంది అవసరాలను ముందుగానే గుర్తించాలని సీఎం సూచించారు. అత్యాధునిక వైద్య పరికరాల కొనుగోలును వేగవంతం చేయాలని నిర్దేశించారు. ఆయా ఆస్పత్రులు పూర్తయ్యే నాటికి అన్ని వైద్యసేవలు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలని దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లను అధికారులు తప్పనిసరిగా సందర్శించాలని ఆదేశించారు. జిల్లాల్లోని ఆస్పత్రులనూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. డిసెంబరులో భారత్ ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్..

వరంగల్ ఎయిర్‌పోర్టు పనుల్లో ముందడుగు..

బౌండరీ వాల్‌కు టెండర్ ఖరారు



ప్రహరీ నిర్మాణానికి టెండర్ ఖరారు చేసిన ఏఏఐ

రూ.13.28 కోట్లకే పనులు దక్కించుకున్న సైదాక్స్ ఇన్ఫ్రా అంచనా కన్నా తక్కువకు బిడ్..

ప్రభుత్వానికి రూ.8 కోట్లు ఆదా

15 నెలల్లో పనులు పూర్తి చేయాలని లక్ష్యం

వరంగల్ (మామనూరు) ఎయిర్‌పోర్టు అభివృద్ధి పనుల్లో కీలక ముందడుగు పడింది. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) మొదటి దశ పనులకు టెండర్ ప్రక్రియను పూర్తి చేసి కాంట్రాక్టు సంస్థను ఖరారు చేసింది. ఎయిర్‌పోర్టుకు కొత్తగా సేకరించిన భూమికి రక్షణ గోడ (బౌండరీ వాల్) నిర్మించే పనులను హైదరాబాద్‌కు చెందిన సైదాక్స్ ఇంజనీర్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్ దక్కించుకుంది. ఈ కాంట్రాక్టును సెప్టెంబర్ 29న ఖరారు చేశారు. ఈ పనుల కోసం ఏఏఐ రూ.21.39 కోట్లను అంచనా వ్యయంగా నిర్ణయించగా,

రాష్ట్రంలో కాంగ్రెస్ శకం ముగిసింది: హరీశ్ రావు



నర్సాపూర్‌లో బీఆర్ఎస్‌లో చేరిన పలువురు కాంగ్రెస్ నేతలు

రోడ్ల మరమ్మతులు కూడా చేయించలేని స్థితిలో ప్రభుత్వం ఉందన్న హరీశ్ రావు

ఫ్యూచర్ సిటీ ఫ్యూచర్ లేని సిటీ అని ఎద్దేవా

మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో పలువురు కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన నేతలకు మాజీ మంత్రి హరీశ్ రావు కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ శకం ముగిసిందని అన్నారు.

సాధారణంగా ప్రతిపక్షం నుంచి అధికార పక్షంలోకి వలసలు ఉంటాయని, కానీ ఎన్నికలకు ఇంకా రెండేళ్ల సమయం ఉన్నప్పటికీ అధికార కాంగ్రెస్ నుంచి నేతలు ప్రతిపక్షమైన బీఆర్ఎస్‌లోకి రావడం అసాధారణమని వ్యాఖ్యానించారు. మూడేళ్ల కాంగ్రెస్ పాలనలో కనీసం రోడ్ల మరమ్మతులు కూడా చేపట్టలేదని, రోడ్లు గుంతలమయంగా మారి ప్రమాదాలకు కారణమవుతున్నాయని ఆయన విమర్శించారు.

అభివృద్ధి పనుల వైఫల్యం కారణంగా ప్రజలు కాంగ్రెస్ నేతలను నిలదీస్తున్నారని, ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటున్న పార్టీలో ఉండటం కంటే కేసీఆర్ నాయకత్వంలో పనిచేయడమే మేలని భావించి కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని హరీశ్ రావు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చెబుతున్న 'ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్టును ఆయన 'ఫ్యూచర్ లేని సిటీ'గా ఎద్దేవా చేశారు. ఇప్పటికే

నా పోటీ హుజూర్‌నగర్ నుంచే..

వదంతులు నమ్మొద్దు: మంత్రి ఉత్తమ్



వచ్చే ఎన్నికల్లో హుజూర్‌నగర్ నుంచే పోటీ చేస్తానని స్పష్టం చేసిన ఉత్తమ్

తుంగతుర్తి నియోజకవర్గానికి మారుతున్నాననే వదంతులు నమ్మవద్దని విజ్ఞప్తి

కాళేశ్వరం డిజైన్ లో లోపాలు ఉంటే ప్రభుత్వమే ఖర్చు భరిస్తుందని వెల్లడి

తెలంగాణ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తన రాజకీయ భవిష్యత్తుపై వస్తున్న ఊహాగానాలకు తెరదించారు. వచ్చే ఎన్నికల్లో తాను హుజూర్‌నగర్ నియోజకవర్గం నుంచే పోటీ చేస్తానని ఆయన స్పష్టం చేశారు. డీలిమిటేషన్ తర్వాత తుంగతుర్తికి మారవచ్చంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని ఆయన కొట్టిపారేశారు. ప్రస్తుతం ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

ఈరోజు హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన

లోక్‌సభ, అన్ని రాష్ట్రాల అసెంబ్లీలను తక్షణమే రద్దు చేయాలి: మల్లికార్జున ఖర్గే

దేశంలో జరిగినవన్నీ అక్రమ ఎన్నికలేనన్న ఖర్గే

మోదీ, అమిత్ షాతో పాటు అందరూ అక్రమంగా పదవుల్లో ఉన్నారని వ్యాఖ్య

ఈవీఎంల దుర్వినియోగం జరిగిందని ఆరోపణ



కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వంపై సంచలన ఆరోపణలు చేస్తూ, తీవ్రమైన డిమాండ్‌ను తెరపైకి తెచ్చారు. దేశంలో జరిగిన ఎన్నికలన్నీ అక్రమమని ఆరోపిస్తూ, లోక్‌సభతో పాటు అన్ని రాష్ట్రాల అసెంబ్లీలను తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కర్ణాటకలోని కలబుర్గిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, దేశంలో ప్రస్తుత పాలన మొత్తం చట్టవిరుద్ధమైన

అమిత్ షా తెలంగాణ పర్యటన రద్దు.

చివరి నిమిషంలో కీలక నిర్ణయం!



తొలుత అక్టోబర్ 4న పర్యటనకు ఖరారైన షెడ్యూల్

మెదక్, కరీంనగర్‌లో పర్యటనకు ఏర్పాట్లు పూర్తి

షెడ్యూల్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

నిరాశలో బీజేపీ శ్రేణులు పర్యటనకు కారణాలు వెల్లడించని పార్టీ

మణి సాక్షి MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక
04 ఆదివారం - అక్టోబర్ 2026

లలోక్‌సభ, అన్ని రాష్ట్రాల అసెంబ్లీలను తక్షణమే రద్దు చేయాలి: మల్లికార్జున ఖర్గే

దేశంలో జరిగినవన్నీ అక్రమ ఎన్నికలేనన్న ఖర్గే.మోదీ, అమిత్ షాతో పాటు అందరూ అక్రమంగా పదవుల్లో ఉన్నారని వ్యాఖ్య
ఈవీఎంల దుర్వినియోగం జరిగిందని ఆరోపణకాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వంపై సంచలన ఆరోపణలు చేస్తూ, తీవ్రమైన డిమాండ్‌ను తెరపైకి తెచ్చారు. దేశంలో జరిగిన ఎన్నికలన్నీ అక్రమమని ఆరోపిస్తూ, లోక్‌సభతో పాటు అన్ని రాష్ట్రాల అసెంబ్లీలను తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కర్ణాటకలోని కలబుర్గిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, దేశంలో ప్రస్తుత పాలన మొత్తం చట్టవిరుద్ధమైన ఎన్నికల పునాదిపైనే నడుస్తోందని ఆరోపించారు.ఈవీఎంల దుర్వినియోగం, ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్)లో జరుగుతున్న అవకతవకల కారణంగానే ఈ డిమాండ్ చేస్తున్నట్లు ఖర్గే స్పష్టం చేశారు. "ఈ రోజు దేశం మొత్తం అక్రమ ఎన్నికల ద్వారానే నడుస్తోంది. మోదీ అక్రమ ప్రధాని, అమిత్ షా అక్రమ మంత్రి అని, దేశంలో ఎన్నికైన ముఖ్యమంత్రులందరూ అక్రమంగా ఆ పదవుల్లో ఉన్నట్టేనని అన్నారు. వాటన్నింటినీ రద్దు చేసి, కేవలం బ్యాలెట్ పత్రాలతోనే మళ్లీ ఎన్నికలు నిర్వహించాలి" అని చెప్పారు.ఈ అంశంపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీతో పాటు ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలతో కూడా చర్చించినట్లు ఖర్గే తెలిపారు. ఈ అక్రమాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టాలని నిర్ణయించామని, అందులో భాగంగా అక్టోబర్ 6వ తేదీన ఢిల్లీలో విపక్ష ఎంపీలందరూ కలిసి ఎన్నికల సంఘం కార్యాలయానికి నిరసన ర్యాలీ నిర్వహిస్తారని వివరించారు. ఓటర్ల జాబితా నుంచి కొన్ని వర్గాల ప్రజల పేర్లను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, దీనిపై యువతలో చైతన్యం కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు.

వరంగల్ ఎయిర్‌పోర్టు పనుల్లో ముందడుగు.. బౌండరీ వాల్‌కు టెండర్ ఖరారు

ప్రహరీ నిర్మాణానికి టెండర్ ఖరారు చేసిన ఏఏఐ రూ.13.28 కోట్లకే పనులు దక్కించుకున్న సైదాక్స్ ఇన్ఫ్రా అంచనా కన్నా తక్కువకు బిడ్.. ప్రభుత్వానికి రూ.8 కోట్లు ఆదా 15 నెలల్లో పనులు పూర్తి చేయాలని లక్ష్యం వరంగల్ (మామనూరు) ఎయిర్‌పోర్టు అభివృద్ధి పనుల్లో కీలక ముందడుగు పడింది. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) మొదటి దశ పనులకు టెండర్ ప్రక్రియను పూర్తి చేసి కాంట్రాక్టు సంస్థను ఖరారు చేసింది. ఎయిర్‌పోర్టుకు కొత్తగా సేకరించిన భూమికి రక్షణ గోడ (బౌండరీ వాల్) నిర్మించే పనులను హైదరాబాద్‌కు చెందిన సైదాక్స్ ఇంజనీర్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్ దక్కించుకుంది. ఈ కాంట్రాక్టును సెప్టెంబర్ 29న ఖరారు చేశారు. ఈ పనుల కోసం ఏఏఐ రూ.21.39 కోట్లను అంచనా వ్యయంగా నిర్ణయించగా, సైదాక్స్ సంస్థ కేవలం రూ.13.28 కోట్లకే పనులు పూర్తి చేస్తామని బిడ్ దాఖలు చేసింది. ఇది అంచనా వ్యయం కంటే 37.89 శాతం తక్కువ. దీనివల్ల ప్రభుత్వానికి దాదాపు రూ.8.10 కోట్లు ఆదా కానుంది.
కాంట్రాక్టు ప్రకారం, కొత్తగా సేకరించిన 283 ఎకరాల భూమి చుట్టూ ప్రీకాస్ట్ బౌండరీ వాల్ నిర్మించడంతో పాటు, పాత ప్రహరీ ఎత్తును కూడా పెంచనున్నారు. బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ (బీసీఏఎస్) నిబంధనలకు అనుగుణంగా ఈ పనులు జరుగుతాయి. అక్టోబర్ 9న పనులు ప్రారంభించి, 15 నెలల్లోగా పూర్తి చేయాల్సి ఉంటుంది. ఒప్పందం ప్రకారం, అక్టోబర్ 14లోపు సైదాక్స్ కంపెనీ ప్రతినిధులు హైదరాబాద్ బేగంపేట ఎయిర్‌పోర్టులోని ఏఏఐ కార్యాలయంలో అధికారిక ఒప్పందంపై సంతకాలు చేయాలి.
రాష్ట్ర ప్రభుత్వం రూ.285 కోట్లతో భూసేకరణ పూర్తి చేసి ఏఏఐకి అప్పగించిన విషయం తెలిసిందే. ప్రహరీ పనుల తర్వాత టెర్మినల్ బిల్డింగ్, ఏటీసీ టవర్ వంటి ఇతర ముఖ్యమైన నిర్మాణాలకు కూడా టెండర్ల ప్రక్రియ కొనసాగుతోంది. 2028 జూన్ నాటికి ఎయిర్‌పోర్టును పూర్తిస్థాయిలో

అమిత్ షా తెలంగాణ పర్యటన రద్దు.. చివరి నిమిషంలో కీలక నిర్ణయం!

తొలుత అక్టోబర్ 4న పర్యటనకు ఖరారైన షెడ్యూల్.మెదక్, కరీంనగర్‌లో పర్యటనకు ఏర్పాట్లు పూర్తి షెడ్యూల్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు నిరాశలో బీజేపీ శ్రేణులు పర్యటనకు కారణాలు వెల్లడించని పార్టీ కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలంగాణ పర్యటన రద్దయింది. ఒక రోజు పర్యటన నిమిత్తం తేయన రాష్ట్రానికి రావాల్సి ఉండగా.. చివరి నిమిషంలో కార్యక్రమాన్ని రద్దు చేసుకున్నారు. దానికి గల కారణాలేంటో అధికారికంగా వెల్లడికాలేదు. షెడ్యూల్ ప్రకారం అమిత్ షా ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయానికి చేరుకుని, లోక్‌భవన్‌లో బస చేయాల్సి ఉంది. ఆదివారం ఉదయం మెదక్, కరీంనగర్ జిల్లాల్లో ఆయన పర్యటిస్తారని.. పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయడంతో పాటు ఇతర కార్యక్రమాల్లో పాల్గొంటారని షెడ్యూల్ లో పేర్కొన్నారు. హోంమంత్రి పర్యటన కోసం మెదక్, కరీంనగర్ జిల్లాల యంత్రాంగం ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేసింది. పోలీసులు కూడా భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. అయితే పర్యటన రద్దుకు గల కారణం మాత్రం ఇంకా స్పష్టంగా తెలియలేదు. ఢిల్లీలో అత్యవసర పరిణామాలు లేదా ఇతర అనివార్య కారణాల వల్లే పర్యటన రద్దయి ఉండొచ్చని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. పర్యటన రద్దుతో బీజేపీ శ్రేణుల్లో నిరాశ నెలకొంది. అమిత్ షా తెలంగాణకు ఎప్పుడు వస్తారనే విషయాన్ని త్వరలో అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.

ఎస్సీ బాలుర, బాలికల వసతి గృహాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్..

జగిత్యాల,(మణి సాక్షి) న్యూస్అక్టోబర్ 04:

ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని, మెట్ పల్లి పట్టణంలోని ఎస్సీ బాలికల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ శనివారం ఆకస్మికంగా పరిశీలించారు.
ఈ సందర్భంగా వసతి గృహాల్లో విద్యార్థులకు అందుతున్న వసతి, భోజనం, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలను పరిశీలించి, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.
వసతి గృహాల పరిసరాలను పరిశీలించి పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ వసతి గృహాల్లో నాణ్యమైన భోజనం, పరిశుభ్రమైన తాగునీరు, సక్రమమైన పారిశుధ్య నిర్వహణ ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై వారితో నేరుగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.
అదేవిధంగా వసతి గృహాల్లో అదనంగా నిర్మిస్తున్న వంటశాల, గదుల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనులు ఏ దశలో ఉన్నాయో, ఇప్పటివరకు ఎంత మేరకు పనులు పూర్తయ్యాయో, మిగిలిన పనులను ఎప్పటిలోగా పూర్తి చేయవచ్చో సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులను నాణ్యతా



ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.వసతి గృహాల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు సమకూర్చడంతో పాటు, నిర్మాణంలో ఉన్న అదనపు సదుపాయాలను త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.ఈ పరిశీలనలో మెట్ పెల్లి ఆర్డీవో నరసింహారావు, ఈఈ, పీఆర్ అధికారి లక్ష్మణరావు, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి జై రాజ్, మండల తహసీల్దార్‌తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



విద్యా, వైద్యంపై జిల్లాల వారీగా ప్రతి వారం సమీక్షించాలి: సీఎం రేవంత్‌రెడ్డి

విద్యా, వైద్యంపై జిల్లాల వారీగా అధికారులు ప్రతి వారం సమీక్షించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో విద్యా, వైద్యంపై సీఎంవో అధికారులతో శనివారం వీజన=ణలో సమీక్షా సమావేశం నిర్వహించారు.
హైదరాబాద్, అక్టోబరు 3 విద్యా, వైద్యంపై జిల్లాల వారీగా అధికారులు ప్రతి వారం సమీక్షించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి (ువశ్రీఘఅస్త్రుఱు జవీ =వఱుఱ్ష్ట్ర =వససఎ) ఆదేశించారు. రాష్ట్రంలో విద్యా, వైద్యంపై సీఎంవో అధికారులతో ఈరోజు (శనివారం) వీజన=ణలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. నిర్మాణంలోని ప్రధాన ఆస్పత్రులపై సీఎం ఆరా తీశారు. ఎల్బీనగర్, అల్వాల్, వరంగల్, ఉస్మానియా ఆస్పత్రుల పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. ఆస్పత్రుల నిర్మాణం పూర్తయ్యే నాటికి సిబ్బంది నియామకాలు పూర్తి చేయాలని మార్గనిర్దేశం చేశారువైద్యులు, ఇతర సిబ్బంది అవసరాలను ముందుగానే గుర్తించాలని సీఎం సూచించారు. అత్యాధునిక వైద్య పరికరాల కొనుగోలును వేగవంతం చేయాలని నిర్దేశించారు. ఆయా ఆస్పత్రులు పూర్తయ్యే నాటికి అన్ని వైద్యసేవలు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలని దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లను అధికారులు తప్పనిసరిగా సందర్శించాలని ఆదేశించారు. జిల్లాల్లోని ఆస్పత్రులనూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు.డిసెంబరులో భారత్ ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్.. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అధికారులను సీఎం ఆదేశించారు. అవసరమైన చోట ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మతులు చేపట్టాలని సూచించారు. తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026 ఏర్పాట్లపైనా ముఖ్యమంత్రి సమీక్షించారు. డిసెంబరులో భారత్ ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమ్మిట్ ఏర్పాట్లు, అతిథులు, పెట్టుబడులపై పకడ్బందీ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. త్వరలో తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలిస్తానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

నా పోటీ హుజూర్‌నగర్ నుంచే.. వదంతులు నమ్మొద్దు: మంత్రి ఉత్తమ్

వచ్చే ఎన్నికల్లో హుజూర్‌నగర్ నుంచే పోటీ చేస్తానని స్పష్టం చేసిన ఉత్తమ్ తుంగతుర్తి నియోజకవర్గానికి మారుతున్నాననే వదంతులు నమ్మవద్దని విజ్ఞప్తి కాళేశ్వరం డిజైన్ లో లోపాలు ఉంటే ప్రభుత్వమే ఖర్చు భరిస్తుందని వెల్లడితెలంగాణ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తన రాజకీయ భవిష్యత్తుపై వస్తున్న ఊహాగానాలకు తెరదించారు. వచ్చే ఎన్నికల్లో తాను హుజూర్‌నగర్ నియోజకవర్గం నుంచే పోటీ చేస్తానని ఆయన స్పష్టం చేశారు. డీలిమిటేషన్ తర్వాత తుంగతుర్తికి మారవచ్చంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని ఆయన కొట్టిపారేశారు. ప్రస్తుతం ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.ఈరోజు హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఉత్తమ్ కుమార్ రెడ్డి... తన నియోజకవర్గం మార్పుపై వస్తున్న వదంతులను ఎవరూ నమ్మవద్దని కోరారు. తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని తన స్వగ్రామం తాటిపాములలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని, అంతమాత్రాన అక్కడి నుంచి పోటీ చేస్తాననడం అవాస్తవమని తెలిపారు. ఈ సందర్భంగా కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మతులపై కూడా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రాజెక్టులోని మూడు బ్యారేజీల పునరుద్ధరణలో డిజైన్‌కు సంబంధించిన లోపాలుంటే, ఆ ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని స్పష్టం చేశారు. అయితే, నిర్మాణ ఏజెన్సీల పరిధిలోకి వచ్చే సమస్యలు ఏవైనా ఉంటే, వాటిని ఆయా సంస్థలే సొంత ఖర్చుతో సరిచేయాల్సి ఉంటుందని ఆయన వివరించారు.

సార్ నోటీసులు ప్రతి నోటీసుదారునికి అందేలా చర్యలు తీసుకోవాలి :జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్...

జగిత్యాల,(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 04:

మెట్ పెల్లి ఆర్డీవో కార్యాలయంలో సార్ ప్రక్రియకు సంబంధించి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ శుక్రవారం సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా జారీ చేసిన నోటీసులు ప్రతి నోటీసుదారునికి తప్పనిసరిగా అందేలా బీఎల్‌వోలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.నోటీసుల పంపిణీలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా, ప్రతి నోటీసుదారునికి సకాలంలో నోటీసులు అందేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు. నోటీసులు అందించిన వివరాలను పక్కాగా నమోదు చేయడంతో పాటు, పంపిణీ ప్రక్రియను బాధ్యతాయుతంగా పూర్తి చేయాలని బీఎల్‌వోలకు స్పష్టం చేశారు.ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను వెంటనే సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రక్రియ మొత్తం పారదర్శకంగా, పకడ్బందీగా జరిగేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. నోటీసుల జారీ, పంపిణీ, స్వీకరణకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రక్రియను సక్రమంగా పూర్తి చేయాలని సూచించారు.
ఈ సమీక్ష సమావేశంలో మెట్ పెల్లి ఆర్డీవో నరసింహారావు, కోరుట్ల ఆర్డీవో జివాకర్ రెడ్డి, మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, సంబంధిత మండల తహసీల్దార్లు, బీఎల్‌వోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.





రాష్ట్రంలో కాంగ్రెస్ శకం ముగిసింది: హరీశ్ రావు

నర్సాపూర్‌లో బీఆర్ఎస్‌లో చేరిన పలువురు కాంగ్రెస్ నేతలు రోడ్ల మరమ్మతులు కూడా చేయించలేని స్థితిలో ప్రభుత్వం ఉందన్న హరీశ్ రావు
ఫ్యూచర్ సిటీ ఫ్యూచర్ లేని సిటీ అని ఎద్దేవా మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో పలువురు కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన నేతలకు మాజీ మంత్రి హరీశ్ రావు కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ శకం ముగిసిందని అన్నారు. సాధారణంగా ప్రతిపక్షం నుంచి అధికార పక్షంలోకి వలసలు ఉంటాయని, కానీ ఎన్నికలకు ఇంకా రెండేళ్ల సమయం ఉన్నప్పటికీ అధికార కాంగ్రెస్ నుంచి నేతలు ప్రతిపక్షమైన బీఆర్ఎస్‌లోకి రావడం అసాధారణమని వ్యాఖ్యానించారు. మూడేళ్ల కాంగ్రెస్ పాలనలో కనీసం రోడ్ల మరమ్మతులు కూడా చేపట్టలేదని, రోడ్లు గుంతలమయంగా మారి ప్రమాదాలకు కారణమవుతున్నాయని ఆయన విమర్శించారు. అభివృద్ధి పనుల వైఫల్యం కారణంగా ప్రజలు కాంగ్రెస్ నేతలను నిలదీస్తున్నారని, ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటున్న పార్టీలో ఉండటం కంటే కేసీఆర్ నాయకత్వంలో పనిచేయడమే మేలని భావించి కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని హరీశ్ రావు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చెబుతున్న 'ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్టును ఆయన 'ఫ్యూచర్ లేని సిటీ'గా ఎద్దేవా చేశారు. ఇప్పటికే ఉన్న నివాస ప్రాంతాల్లో కనీస సౌకర్యాలు కల్పించకుండా, ఇలాంటి ప్రాజెక్టులు చేపట్టడం ఏంటని ఆయన మండిపడ్డారు.

మణి సాక్షి MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక

మణి సాక్షి MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక

పాషా ను సన్మానించిన యూత్ నాయకులు...

మెట్ పల్లి (మణి సాక్షి) అక్టోబర్ 04:

కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా ను టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు నివాసంలో ఘనంగా సన్మానించారు. శనివారం పాషా ను మర్యాదపూర్వకముగా కలసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పాషా మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి పార్టీతో పాటు ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ మహమ్మద్ ఖిజార్ మహమ్మద్ పైసల్ మహమ్మద్ జయాన్ మాలిక్ తదితరులు పాల్గొన్నారు



విద్యుత్ ఉద్యోగిపై అర్ధరాత్రి దాడి అమానుషం

- విద్యుత్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రాంజీ

జగిత్యాల,సారంగాపూర్ (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 4:

సారంగాపూర్ సబ్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎల్ఎంఓ ఫణి చంద్రశేఖర్‌పై రాత్రి 11.30 గంటల సమయంలో జరిగిన దాడిని విద్యుత్ ఉద్యోగుల సంఘం నాయకులు తీవ్రంగా ఖండించారు. విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగిపై దాడి చేయడం అమానుషమని, ఇలాంటి ఘటనలు ఉద్యోగుల భద్రతకు తీవ్ర విఘాతం కలిగిస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు, 327 విద్యుత్ ఉద్యోగుల సంఘం జగిత్యాల జిల్లా కార్యదర్శి నూనావత్ రాంజీ నాయక్ మాట్లాడుతూ.. ప్రజలకు నిరంతర విద్యుత్ సేవలు అందించేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న విద్యుత్ ఉద్యోగులపై దాడులకు పాల్పడటం దురదృష్టకరమన్నారు. విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులకు తగిన భద్రత కల్పించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందన్నారు. ఫణి చంద్రశేఖర్‌పై దాడికి పాల్పడిన వారిపై తగిన చర్యలు.తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల ఆత్మగౌరవం, భద్రత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు....



షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ ధ్యేయంగా ఉద్యమ కార్యాచరణ ప్రణాళిక .....

కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి....

మెట్ పల్లి (మణి సాక్షి) అక్టోబర్ 04:

జగిత్యాల జిల్లాలోని ఏకైక వ్యవసాయ ఆధారిత పరిశ్రమ అయిన ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ ధ్యేయంగా కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి సాధన సమితి (రిజిస్టర్ నెంబర్ 862) అధ్వర్యంలో రాజకీయాలకతీతంగా ఉద్యమ కార్యచరణ ప్రణాళికను రూపొందిస్తున్నట్లు కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి తెలిపారు. మెట్ పల్లిలో శనివారం నాడు విలేకరులతో శేర్ నర్సారెడ్డి మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధితో పాటు మెట్ పల్లి, కోరుట్ల, ఇబ్రహీంపట్నం మల్లాపూర్ మండలాల్లోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు, ప్రజా ప్రతినిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి సాధన సమితి (రిజిస్టర్డ్ నెం. 862) ఉద్యమిస్తుందని వెల్లడించారు. గత ప్రభుత్వ



హయాంలో పాలకుల తప్పుడు విధానాల కారణంగా ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీని మూసివేసిన కారణంగా చెరుకు రైతులతో పాటు షుగర్ ఫ్యాక్టరీపై ఆధారపడ్డ ఆధారపడ్డ కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని శేర్ నర్సారెడ్డి పేర్కొన్నారు. గత శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో మూసివేసిన ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీని పునరుద్ధరిస్తామని ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చోరవ తీసుకొవాలని కోరారు. మూసివేసిన ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ ప్రక్రియలో జరుగుతున్న జాప్యాన్ని నివారించి వేగవంతం చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే తగు చర్యలు చేపట్టాలని లేకపోతే కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి సాధన సమితి ఆధ్వర్యంలో రాజకీయాలకతీతంగా భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నట్లు కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి తెలిపారు.

హిందూ దేవాలయాలపై దాడులను ఖండించాలి.

- నిందితులను వెంటనే శిక్షించాలి.

బిజెపి రాష్ట్ర నాయకులు మర్రిపెల్లి సత్యమ్....

జగిత్యాల/వెల్గటూరు: (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 4: దిల్ సుక్ నగరులోని సంతోషిమాత ఆలయంలో మహమ్మద్ అన్సారి అనే వ్యక్తి అల్లాహు అక్బర్ అంటూ పూజారి గుడి లోపల పూజ చేస్తున్న సమయంలో అమ్మవారి విగ్రహాన్ని కర్రతో కొట్టి దాడి చేయడం దుర్మార్గమైన చర్య అని ఇది యావత్ హిందువుల మనోభావాలు దెబ్బతీయటమేనని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రిపెల్లి సత్యమ్ అన్నారు. తెలంగాణలో హిందూ దేవాలయాలపై వరుసగా దాడులు విపరీతంగా పెరిగిపోయాయని అన్యమతస్తులు హిందూ దేవాలయాలపై దాడి చేసి దేవీ దేవతల విగ్రహాలను ధ్వంసం చేయడం దాడులకు పాల్పడిన మతోన్మాదులను మతిస్థిమితం లేని పిచ్చివాళ్లుగా ముద్ర వేయడము తెలంగాణలో ప్రభుత్వ యంత్రాంగానికి పరిపాటి అయిందని విమర్శించారు.ప్రభుత్వ యంత్రాంగమే నిందితులను శిక్ష నుండి తప్పించేందుకు ఒక పథకం ప్రకారం కేసు నీరుగారి పోయే విధంగా నిందితుడు నిర్దోషిగా బయటపడేందుకు ప్రభుత్వం సహకరిస్తుందని అన్నారు.గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో కూడా అలానే జరుగుతుందని అన్నారు.గతంలో కెసిఆర్ హిందువులను హిందుగాల్లు బొందుగాళ్లని ఎంఐఎం నాయకుల మెప్పు కోసం వారి భయపడ్డారని ప్రస్తుతం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అంటే ముస్లింల పార్టీ అని ముస్లింలు అంటేనే కాంగ్రెస్ పార్టీ అని చేసిన వ్యాఖ్యలు



ఈ మధ్య కాలంలో తినేవారికి ఒక దేవుడు తాగేవారికి ఒక దేవుడు పెళ్లి కాని వారికి ఒక దేవుడు ఇద్దరు పెళ్ళాలు ఉన్న వారికి ఒక దేవుడు పెళ్లి కాని వారికి ఒక దేవుడు అంటూ వ్యంగ్యంగా మాట్లాడి దేవి దేవతల మధ్య విభజన తీసుకొచ్చి రాముడు కొందరి దేవుడు శివుడు కొందరి దేవుడు అంటూ మాట్లాడిన మరుసటిరోజే దిల్ షుక్ నగర్ లోని అమ్మవారి ఆలయంలో దాడి జరగడం చూస్తే ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు దాడులు చేసే వారికి మద్దతుగా ఉన్నాయని ఎద్దేవా చేశారు.గతంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే భారతదేశం ముస్లింల దేశం అని ఈ దేశంలోని వనరులపై మొదటి హక్కు ముస్లింలదేనని వ్యాఖ్యానించడం కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలను ప్రోత్సహించడం లాంటిదని అన్నారు. అన్యమతస్తులు కేవలం హిందూ దేవాలయాలపై మాత్రమే దాడులు చేస్తున్నారని ఒకవేళ దాడులకు పాల్పడేవారు మతిస్థిమితం లేని వారైతే చర్చిల మీద మసీదుల మీద ఎందుకు దాడులు జరగడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిజెపి మండల అధ్యక్షుడు భూపతి జనార్దన్ మండల నాయకులు సంఘు వెంకటగిరి, దశముఖి శివకుమార్, రామగిరి శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు

గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా చేతులు మీదుగా 'ఎఫ్‌పీటీఏ 65వ వార్షిక సర్వసభ్య సమావేశం, కాన్ఫరెన్స్ 2026' ప్రారంభం....

హైదరాబాద్,(మణి సాక్షి)న్యూస్ అక్టోబర్ 4:

హైదరాబాద్ పట్టణ కేంద్రంలో 2026: ఫెడరేషన్ ఆఫ్ పేపర్ ట్రేడర్స్ అసోసియేషన్స్ (ఎఫ్‌పీటీఏ), తెలంగాణ పేపర్ మర్చంట్స్ అసోసియేషన్ (టీపీఎంఏ) ఆధ్వర్యంలో మాదాపూర్‌లోని నోవాటెల్ హెచ్ఐసీసీలో ఏర్పాటు చేసిన 'ఎఫ్‌పీటీఏ 65వ వార్షిక సర్వసభ్య సమావేశం, కాన్ఫరెన్స్ 2026'ను గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా ప్రారంభించారు. ఈనెల 5వ తేదీ వరకు జరగనున్న ఈ సదస్సుకు దేశవ్యాప్తంగా వెయ్యి మందికి పైగా కాగిత వ్యాపారులు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ఎఫ్‌పీటీఏ ప్రెసిడెంట్ నామినీ టీ కిషన్ సింగ్ మాట్లాడుతూ కాగితం మిల్లులకు, వినియోగదారులకు మధ్య పేపర్ వ్యాపారులు కీలకమైన వారధిగా పని చేస్తున్నారని చెప్పారు. ప్రచురణకర్తలు, నోట్‌బుక్ తయారీదారులు, ప్రింటర్లు, కన్వర్టర్లతో పాటు పలు ఇతర పరిశ్రమలకు కాగితాన్ని సరఫరా చేస్తున్నారని తెలిపారు. కాగితం అనేది కేవలం ఒక సాధారణ వస్తువు మాత్రమే కాదని, అది మన జీవితాల్లో, మన ఆర్థిక వ్యవస్థలో, దేశ నిర్మాణంలో అంతర్భాగమని పేర్కొన్నారు. 'కాగితానికి మద్దతు ఇవ్వండి, కాగితాన్ని ఉపయోగించండి, కాగితాన్ని ప్రేమించండి' ఇదే తమ నినాదమన్నారు. ఈ రంగానికి అవసరమైన మద్దతును, ముఖ్యంగా గిడ్డంగుల కొరతను గుర్తించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌తో సహా పలు ప్రాంతాల్లో కాగితాన్ని నిల్వ చేయడానికి, పరిశ్రమలకు సమర్థవంతంగా సరఫరా చేయడానికి అందుబాటు ధరల్లో స్థలాలు లభించకపోవడం ఒక పెద్ద సవాలుగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా తెలంగాణ పేపర్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అభిషేక్ విజయ్‌వర్గీయ మాట్లాడుతూ ఏటా 2.4 కోట్ల టన్నులకు పైగా ఉత్పత్తి చేస్తూ ఆర్థిక వ్యవస్థకు లక్ష కోట్ల పైగా మద్దతు ఇస్తూ, దాదాపు 5 లక్షల మందికి ప్రత్యక్షంగా, 15 లక్షల మందికి పరోక్షంగా ఉపాధి కల్పిస్తున్న భారతీయ కాగిత పరిశ్రమ ఆర్థిక వ్యవస్థలో ఒక కీలక స్తంభంగా ఉందని పేర్కొన్నారు. అయినా, ప్రపంచ సగటు తలసరి కాగిత వినియోగం సుమారు 57 కిలోలుగా ఉండగా, భారతదేశంలో ఇది కేవలం 16 కిలోలు మాత్రమే ఉందని, ఇది పరిశ్రమ విస్తరణకు ఉన్న అపారమైన అవకాశాలను సూచిస్తోందని తెలిపారు. ఈ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజీఎం) కాగిత వ్యాపారులు, తయారీదారులు, పారిశ్రామిక ప్రముఖులు, నిపుణులను ఒకచోట చేర్చి సాంకేతిక సదస్సులు, పరిశ్రమ పురోగతి, కొత్త అవకాశాలు, సవాళ్ళపై సమగ్ర చర్చలకు వేదికగా నిలుస్తోందని అన్నారు. ధరలలో హెచ్చుతగ్గులు, పెరుగుతున్న దిగుమతులు, పన్నుల విధానం, వర్కింగ్ క్యాపిటల్ కొరత, సుస్థిరత, సాంకేతికత, కాగిత వినియోగాన్ని పెంచే మార్గాలు వంటి ప్రధానాంశాలు ఈ చర్చల్లో ఉంటాయని వివరించారు. గౌర్ గోపాల్ దాస్ ఇచ్చే ప్రసంగంతో పాటు పలు స్ఫూర్తిదాయక, పారిశ్రామిక సెషన్లు కూడా ఈ కార్యక్రమంలో భాగమన్నారు.

ఈ సందర్భంగా టీపీఎంఏ గౌరవ కార్యదర్శి ఆశిష్ జైన్ భన్సాలీ మాట్లాడుతూ టీపీఎంఏ మాజీ అధ్యక్షుడు కిషన్ సింగ్ ఎఫ్‌పీటీఏ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టనుండటం ఈ కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణ అన్నారు. ఇది తెలంగాణ కాగిత వ్యాపార వర్గానికి గర్వకారణమన్నారు. డిజిటలైజేషన్ వేగంగా విస్తరిస్తున్నప్పటికీ విద్య, ప్రచురణ, ప్రింటింగ్, ప్యాకేజింగ్ వంటి అనేక రంగాల్లో కాగితం అత్యవసరమైన సాధనంగానే కొనసాగుతోందని పేర్కొన్నారు. ప్రతిపాదిత జీఎస్టీ సవరణల్లో భాగంగా కాగితం, కాగిత సంబంధిత ఉత్పత్తులపై జీఎస్టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దీనివల్ల తయారీదారులు, వ్యాపారులు, వినియోగదారులు, విద్యార్థులు, విద్యా సంస్థలు, ప్రచురణకర్తలు, ప్రింటర్లతో పాటు విద్యా ఆర్థిక వ్యవస్థకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. నోట్‌బుక్‌లు, ఎక్స్‌ర్‌సైజ్ పుస్తకాలపై 'జీరో జీఎస్టీ'ని సరళతరం చేసి సమర్థవంతంగా అమలు చేయాలని, తద్వారా విద్యా సంబంధిత స్టేషనరీ ధరలు తగ్గి మరింత మంది కాగితాన్ని ఉపయోగించేలా ప్రోత్సహించినట్లవుతుందని స్పష్టం చేశారు. అల్పాదాయ ఎంఎస్ఎమ్ఈ వ్యాపారులకు బ్యాంక్ లిమిట్ల పునరుద్ధరణ, క్రెడిట్ గ్యారెంటీ పథకాల ద్వారా సులభమైన, సరసమైన వర్కింగ్ క్యాపిటల్ రుణ సదుపాయాలు కల్పించాలని కోరారు. కాగిత వ్యాపారానికి భారీగా నిల్వలు అవసరమైనందున, సరుకు నిల్వలను నిర్వహించడానికి, కొనుగోలు కస్టమర్ చెల్లింపుల మధ్య ఉండే సమయ వ్యత్యాసాన్ని తట్టుకోవడానికి గరిష్టమైన మూలధనం అవసరమని వివరించారు.

సుమారు 2.5 కోట్ల టన్నుల వార్షిక ఉత్పత్తి సామర్థ్యంతో ఏటా దాదాపు 5.8 నుంచి 6 శాతం వృద్ధి రేటును నమోదు చేస్తూ భారతదేశం ప్రపంచంలోనే మూడో అత్యధిక కాగిత ఉత్పత్తి దేశంగా నిలుస్తోందని, కాగితం, పేపర్‌బోర్డ్ వ్యాపార పరిమాణం 23.84 మిలియన్ టన్నులుగా అంచనా వేయడమైనది, కాగితం, సంబంధిత ఉత్పత్తుల వాణిజ్య రంగం ఏటా సుమారు 7 నుంచి 10 శాతం వృద్ధితో దాదాపు రూ.50,000 కోట్ల టర్నోవరు కలిగి ఉంది, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మార్కెట్ విలువ సుమారు రూ.3,600 కోట్లుగా ఉండగా, ఇందులో తెలంగాణ వాటా దాదాపు రూ.1,650 కోట్లు కాగా, ఒక్క హైదరాబాద్ నగర వాటాయే రూ.1,000 కోట్లుగా ఉంది. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా పర్యావరణహిత కాగితపు ఉత్పత్తులను ప్రోత్సహించడంతో పాటు విద్య, ప్రచురణ, ప్రింటింగ్, ప్యాకేజింగ్, ఈ-కామర్స్, ఫార్మాస్యూటికల్స్, ఎఫ్ఎమ్‌సీజీ, తయారీ రంగాల ద్వారా కాగిత వినియోగాన్ని మరింత పెంచేందుకు అపారమైన అవకాశాలు ఉన్నాయని పరిశ్రమ భావిస్తోంది. కాగిత వినియోగం వల్ల అడవులు అంతరించిపోతాయనే అపోహను తొలగించడానికి కూడా ఎఫ్‌పీటీఏ ప్రయత్నిస్తోంది. పారిశ్రామిక గణాంకాల ప్రకారం, భారతదేశ కాగిత ఉత్పత్తిలో 74 నుంచి 76 శాతం రీసైకిల్ చేసిన వ్యర్థ కాగితం నుంచే తయారవుతోంది. కేవలం 18 నుంచి 20 శాతం మాత్రమే కలప ఆధారితంగా ఉండగా, మిగిలిన 6 నుంచి 8 శాతం చెరకు పిప్పి (బగాస్) వంటి వ్యవసాయ వ్యర్థాల నుంచి ఉత్పత్తి అవుతోంది. పునరుత్పాదక, రీసైకిల్ చేయగల పదార్థంగా కాగితాన్ని మరింత ఉత్తేజితం చేసేందుకు బాధ్యతాయుత వినియోగం, రీసైక్లింగ్, సుస్థిర సేకరణ పద్ధతులు పరిశ్రమ గట్టిగా సమర్థిస్తోంది. ఈ





ప్రతిష్టాత్మక కార్యక్రమం 19 సంవత్సరాల తర్వాత తిరిగి హైదరాబాద్‌లో జరుగుతోంది. హైదరాబాద్‌కు చెందిన తిరుమల బాలాజీ పేపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ టీ కిషన్ సింగ్ ఎఫ్‌పీటీఏ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐటీసీ లిమిటెడ్ (పీఎస్‌పీడీ) సీఈఓ రాజేష్ పాసార్య, విశిష్ట అతిథులుగా ఐపిఎంఎ ప్రెసిడెంట్ ఁ సెస్మి పేపర్స్ లిమిటెడ్ సీఎండీ పవన్ అగర్వాల్, జెకె పేపర్స్ లిమిటెడ్ ప్రెసిడెంట్ ఁ డైరెక్టర్ ఏఎస్ మెహతా, ఇమామి పేపర్ మిల్స్ లిమిటెడ్ సీఈఓ ఁ హోల్-టైమ్ డైరెక్టర్ ముకేష్ కుమార్ ఖైతాన్ విచ్చేశారు. ఎఫ్‌పీటీఏ అధ్యక్షుడు రాజేష్ జైన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎఫ్‌పీటీఏ ప్రెసిడెంట్ నామినీ టీ కిషన్ సింగ్, టీపీఎంఏ అధ్యక్షుడు అభిషేక్ విజయ్‌వర్గీయ, గౌరవ కార్యదర్శి ఆశిష్ జైన్ భన్సాలీ తదితరులు పాల్గొన్నారు.

మణి సాక్షి MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక

నిరుద్యోగ యువత కలలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

ప్రతిభకు ఆర్థిక పరిస్థితులు అడ్డంకి కాకూడదు..

పీఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఒక్కో అభ్యర్థికి రూ.40 వేల విలువైన ఆన్‌లైన్ కోచింగ్ ఉచితం

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి....

హైదరాబాద్,(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 04:





నిరుద్యోగ యువత కలలను సాకారం చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఒక్కో అభ్యర్థికి సుమారు రూ.40 వేల విలువైన ఆన్‌లైన్ కోచింగ్ యాక్సెస్‌ను ఉచితంగా పి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందిస్తామని నిరుద్యోగ యువతకు హామీ ఇచ్చారు.

అడిగిందే తడవుగా

ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధమయ్యే ప్రతిభ, పట్టుదల ఉన్నప్పటికీ కోచింగ్, హాస్టల్ ఖర్చులు భరించే ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు పడుతున్నాం.

కోచింగ్ ఫీజులు, హాస్టల్ ఖర్చులు భరించలేక నాణ్యమైన కోచింగ్‌కుదూరమవుతున్నామని తమ గ్రామాలు, పట్టణాల్లోనే ఉంటూ ప్రముఖ కోచింగ్ సంస్థల నుచి శిక్షణ పొందే అవకాశం కల్పించాలని నిరుద్యోగ జేఏసీ నాయకులు శనివారం నాడు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కోరారు.

వారి విజ్ఞప్తిపై వెంటనే స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రతిభ ఉన్న యువత ఆర్థిక పరిస్థితుల కారణంగా వెనుకబడకూడదనే ఉద్దేశంతో ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ అందించేందుకు సిద్ధమని ప్రకటించారు.రూ.40 వేల విలువైన కోచింగ్.. ఉచితంగా అందుబాటులోకిప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధమయ్యే అభ్యర్థుల్లో మంచి ఆదరణ ఉన్న ఆర్.సి. ఎగ్జామ్స్ కోచింగ్ సంస్థకు చెందిన ఆన్‌లైన్ క్లాసులు, మాక్ టెస్టుల యాక్సెస్‌ను పీఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు.

ఈ నెల 28వ తేదీ నుంచి ఈ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చే దిశగా చర్యలు చేపడతామని వెల్లడించారు.

ఖమ్మం నుంచి రాష్ట్రవ్యాప్తంగా..ఇప్పటికే పీఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల కోసం ఉచిత కోచింగ్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఖమ్మంలో అమలు చేస్తున్న ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులోకి తీసుకురావాలనే నిరుద్యోగ యువత విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి తెలిపారు.

ఈ ఆన్లైన్ కోర్స్ లో భాగంగా ఎస్ఐ, కానిస్టేబుల్, గ్రూప్ 1 ప్రిలిమ్స్, గ్రూప్ 2,3,4 , పంచాయతీ సెక్రెటరీ, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, రైల్వే, ఇతర అన్ని పోటీ పరీక్షలకు జనరల్ స్టడీస్ పేపర్ , ప్రాక్టీస్ టెస్టులు అందుబాటులో ఉంటాయి.

ఒక సారీ రిజిస్టర్ అయినవారికి సుమారు 5 వేలకు పైగా వీడియో క్లాసులు తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో 1 సంవత్సరం పాటు అందుబాటులో ఉండే విధంగా డిజిటల్ వేదిక రూపకల్పన ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా మరింత విస్తృతంగా అమలు చేసే అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి, అవసరమైన కార్యాచరణ రూపొందిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

మంత్రి పొంగులేటికి నిరుద్యోగ జేఏసీ కృతజ్ఞతలు

తమ విజ్ఞప్తిపై వెంటనే స్పందించి ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ అందించేందుకు ముందుకొచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి నిరుద్యోగ జేఏసీ నాయకులు వంశీ, చెర్రీ ప్రవీణ్, తేజావత్ ప్రవీణ్, శిరీష కృతజ్ఞతలు తెలిపారు.

లబ్రాండ్స్ ఫిట్ మల్టీ బ్రాండ్ స్టోర్‌ను సందర్శించిన అడువాల జ్యోతి లక్ష్మణ్...

జగిత్యాల,(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 4:

జగిత్యాల పట్టణంలోని బైపాస్ రోడ్డులో నూతనంగా ప్రారంభమైన బ్రాండ్స్ ఫిట్ మల్టీ బ్రాండ్ స్టోర్‌ను మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె స్టోర్‌లో షాపింగ్ చేసి, నిర్వాహకులు అందించిన కూపన్‌ను ఫిల్ చేసి కూపన్ బాక్స్‌లో వేశారు.

ఈ సందర్భంగా జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ, నూతనంగా ప్రారంభమైన బ్రాండ్స్ ఫిట్ మల్టీ బ్రాండ్ స్టోర్ ప్రజలకు నాణ్యమైన ఉత్పత్తులను అందిస్తూ మంచి ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. వ్యాపార రంగంలో మరింత అభివృద్ధి సాధించి, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాగుల ప్రదీప్, నాయకులు, స్టోర్ నిర్వాహకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





గురుకులాల్లో విద్యా ప్రమాణాలతో పాటు మౌలిక వసతుల బలోపేతం

- యూనిఫార్మ్‌లు, షూస్, పుస్తకాలు సకాలంలో అందాలి

- శానిటేషన్, భద్రత, తాగునీరు, వంటశాలలపై ప్రత్యేక దృష్టి క్వాలిటీ క్వాంటిటీ కి ప్రాధాన్యత ఇవ్వాలి

- ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రత్యేక కార్యాచరణ...

హైదరాబాద్,(మణి సాక్షి) న్యూస్అక్టోబరు 4:







రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ గురుకులాలు, సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలోని వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.

విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న యూనిఫార్మ్‌లు, షూస్, పుస్తకాలు తదితర వస్తువులు ఆలస్యం లేకుండా అందించాలని అధికారులను ఆదేశించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో శనివారం గురుకులాలు, వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలల్లో పి ఎం యు. ద్వారా చేపడుతున్న కార్యక్రమాలపై మంత్రి సమీక్ష నిర్వహించారు.సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి సభ్య సాచి ఘోష్, ఎస్ పి డి డి. కార్యదర్శి శ్రీమతి విజయేంద్ర బోయి ఉన్నతాధికారులతో ఈ సమీక్ష నిర్వహించారు.రాష్ట్ర స్థాయి నుంచి జిల్లాలకు చేరిన యూనిఫార్మ్‌లు, షూస్, పుస్తకాలు తదితర సామగ్రిని విద్యార్థులకు వెంటనే అందించాలని మంత్రి సూచించారు. సరఫరా ఎక్కడ నిలిచిపోయింది.. ప్రొక్యూర్‌మెంట్‌లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. అనే అంశాలను గుర్తించి జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకోవాలని అధికారులను ఆదేశించారులి. ప్రతి అంశానికి నిర్దిష్ట గడువు నిర్ణయించి, పురోగతిపై నివేదికలు తీసుకోవాలని సూచించారు.వందలాది మంది విద్యార్థులు ఉండే పెద్ద క్యాంపస్‌లలో ప్రస్తుత పారిశుద్ధ్య సిబ్బంది సరిపోతున్నారా అనే అంశాన్ని పరిశీలించాలని మంత్రి ఆదేశించారు. అవసరమైన చోట్ల పారిశుద్ధ్య, స్వామెంజింగ్ సేవలను సమర్థంగా నిర్వహించేందుకు తగిన విధానం రూపొందించాలన్నారు. స్థానిక అవసరాలను బట్టి కాంటింజెన్సీ సిబ్బందిని వినియోగించడంతో పాటు, అవసరమైతే పారదర్శక ఆన్‌లైన్ టెండర్ విధానాన్ని పరిశీలించాలని సూచించారు. ప్రస్తుతము సిబ్బందికి అందిస్తున్న వేతనాలు చాలా తక్కువ ఉన్నాయి అని వాటిని పెంచేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి అధికారులు ఆదేశించారు.గురుకులాలను పూర్తి స్థాయిలో మరింత తీర్చిదిద్దేందుకు విద్యార్థుల సంఖ్య, స్థానిక అవసరాలకు అనుగుణంగా సమగ్ర మౌలిక వసతుల ప్రణాళిక రూపొందించాలని మంత్రి సూచించారు. తరగతి గదులు, వంటశాలలు, తాగునీరు, ఆర్ఓ ప్లాంట్లు, వాషింగ్ సదుపాయాలు, శానిటేషన్, అవసరమైన పరికరాలను ఒకే ప్రణాళికలో చేర్చాలన్నారులి. ఇప్పటికే అమలులో ఉన్న మంచి ఇంటిగ్రేటెడ్ బిల్డింగ్ నమూనాలను పరిశీలించి, అనువైన వాటిని ఇతర ప్రాంతాల్లోనూ అమలు చేసే అవకాశాలను పరిశీలించాలని తెలిపారు.విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైన చోట్ల భద్రతా సిబ్బంది, పోలీసు సమన్వయం, సీసీ కెమెరాల ఏర్పాటుపై సమగ్రంగా పరిశీలించాలని ఆదేశించారు. ముఖ్యంగా బాలికల గురుకుల విద్యాలయాల సంస్థల లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటిని స్థానిక పోలీస్ స్టేషన్ కు అనుసంధానం చేయాలని మంత్రి ఆదేశించారు.గురుకులాల్లో విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి సూచించారు. బోధనా విధానంలో ఏకరూపత తీసుకురావడంతో పాటు గతంలో ఎదురైన బోధనా సమస్యలను గుర్తించి పరిష్కరించాలన్నారు. మారుమూల ప్రాంతాల్లో సబ్జెక్టు నిపుణుల సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి ఆన్‌లైన్ తరగతులు, రిమోట్ అకడమిక్ సపోర్ట్, ఫౌండేషన్ కోర్సులను విస్తరించాలని సూచించారులి.హైదరాబాద్‌లో అందుబాటులో ఉన్న సబ్జెక్టు నిపుణుల సేవలను జిల్లాల విద్యార్థులకు కూడా ఉపయోగపడేలా వర్చువల్ తరగతులు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు పుస్తకాలు, స్టడీ మెటీరియల్, డిజిటల్ లెర్నింగ్ వనరులు, అదనపు కోచింగ్ అందించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు.

పోటీ పరీక్షలు, ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలపై విద్యార్థులకు మార్గదర్శనం కల్పించాలని సూచించారుసాంక్షన్ అయిన పోస్టులు, ప్రస్తుతం పనిచేస్తున్న సిబ్బంది, ఖాళీల వివరాలను సమగ్రంగా పరిశీలించాలని మంత్రి ఆదేశించారు. నియామకాల సమయంలో పోస్టుల మంజూరు, రోస్టర్, సీనియారిటీ, నియామక విధానం, ఆర్థిక శాఖ అనుమతులను పరిగణనలోకి తీసుకున్నారా అనే అంశాలను ధ్రువీకరించాలని సూచించారు. సంబంధిత వివరాలను గవర్నింగ్ బాడీ ముందుంచి అవసరమైన నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. గురుకులాలు, విద్యా సంస్థలకు సంబంధించిన భవనాల అద్దెలపై జీఎస్టీ వర్తింపు అంశాన్ని కూడా సమావేశంలో సమీక్షించారు. అద్దె రేటు జీఎస్టీతో అదనంగా కలపడం అనే విషయాన్ని ఒప్పందాల్లో స్పష్టంగా పేర్కొనాలని నిర్ణయించారు. విద్యా సంస్థలు, వసతి గృహాలకు వర్తించే జీఎస్టీ నిబంధనలు, మినహాయింపులపై పరిశీలించాలని సూచించారు. విద్యార్థుల విద్య, ఆరోగ్యం, భద్రత, వసతి, పారిశుద్ధ్యం, మౌలిక వసతులు తదితర అన్ని అంశాలను సమగ్రంగా పర్యవేక్షిస్తూ.. ప్రతి సమస్యకు బాధ్యులైన అధికారులను, గడువును నిర్దేశించి ఫలితాలు సాధించాలని మంత్రి స్పష్టం చేశారు.ముఖ్యంగా విద్యార్థులకు అందాల్సిన వస్తువుల సంబంధించి ఒక నిర్దిష్టమైన గడువు లోగా అందరికీ అందేలా చూసేందుకు ఒక అధికారికి బాధ్యత పెట్టి నిర్దేశిత సమయంలో అందేలా చూడాలని మంత్రి అధికారులు ఆదేశించారు.

ఈ సమీక్షలో ఎస్సీ గురుకులాల కార్యదర్శి రవి గుగులోతు, ఎస్టీ గురుకులాల కార్యదర్శి శ్రీమతి సీతాలక్ష్మి, ఆశ్రమ పాఠశాలల డైరెక్టర్ సర్వేశ్వర్‌రెడ్డి, ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.